ఎంపికైతే నెలకు 78 వేల ఉపకార వేతనం

జపాన్‌లో ఎంఎస్, పీహెచ్‌డీలకు స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు జపాన్ ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నది. జపనీస్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ కల్చర్, స్పోర్ట్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎంఈఎక్స్‌టీ) పేరిట ఇస్తున్న ఈ స్కాలర్‌షిప్‌లకు న్యూఢిల్లీలోని జపాన్ ఎంబసీ మే 3 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్), పీహెచ్‌డీ కోర్సుల్లో చేరిన వారికి స్కాలర్‌షిప్స్ అందజేస్తారు. అభ్యర్థులు 35 ఏండ్ల లోపువారయ్యి ఉండాలి. ఎంపికైన నాన్ రెగ్యులర్ స్టూడెంట్స్‌కు నెలకు రూ.78,600 స్టైపెండ్‌గా ఇస్తారు. ఇక రెగ్యులర్ స్టూడెంట్స్‌కు నెలకు రూ. 79,200, డాక్టోరల్ కోర్సుల్లో చేరిన వారికి రూ. 79,700 స్టైఫండ్‌గా అందజేస్తారు. రానుపోను ప్రయాణఖర్చులు కూడా జపాన్ ప్రభుత్వమే చెల్లిస్తుంది. జూన్ 15న రాత పరీక్ష నిర్వహిస్తారు. జూన్ 15 -17 మధ్యకాలంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. వివరాలకు https://www. in. emb-japan.go.jp/education వెబ్‌సైట్‌ను లేదా ఢిల్లీలోని జపాన్ ఎంబసీని సంప్రదించవచ్చు.

జేఈఈ ప్రాథమిక కీ, రెస్పాన్స్‌షీట్లు విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ) : ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ -2 పేపర్ -1 ప్రాథమిక కీ, స్టూడెంట్ రెస్పాన్స్‌షీట్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విడుదల చేసింది. ఈ నెల 4 నుంచి 9 వరకు నిర్వహించిన పరీక్షల ప్రాథమిక 'కీ'లను తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. కీపై అభ్యంతరాలను ఆదివారం రాత్రి 11 గంటల వరకు తెలియజేయవచ్చు.

రేపటి నుంచి అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ వర్సిటీల సమావేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ) : అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీల 98వ వార్షిక సమావేశాలకు హైదరాబాద్ వేదికైంది. ఈ నెల 15,16,17న ఈ సమావేశాలు శామీర్‌పేటలోని లియోనియో హోలిస్టిక్ డెస్టినేషన్‌లో జరుగనున్నాయి. సోమవారం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, ఏఐసీటీఈ చైర్మన్ టీజీ సీతారాం, అధ్యక్షుడు జీడీ శర్మ, సెక్రటరీ జనరల్ పంకజ్ మిట్టల్, ఇక్ఫాయ్ యూనివర్సిటీ వీసీ ఎల్ఎస్ గణేశ్ తదితరులు పాల్గొంటారు.

ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్ పోస్టులకు వయోపరిమితిని సడలించాలి

ప్రభుత్వానికి బీఎఫ్ఏ, టీటీసీ అభ్యర్థుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్13 (నమస్తే తెలంగాణ): ఆర్ట్ టీచర్, క్రాఫ్ట్ టీచర్ పోస్టులకు వయో పరిమితి సడలింపును ఇతర ఉద్యోగాల మాదిరిగానే ఇవ్వాలని ప్రభుత్వానికి బీఎఫ్ఏ, టీటీసీ అభ్యర్థులు శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగార్థుల కోసం రెండేండ్ల వయో పరిమితిని సడలించిందని తెలిపారు. అదేతరహాలో ఆర్ట్, అండ్ క్రాఫ్ట్ టీచర్ పోస్టుల ఉద్యోగార్థులకు కూడా సడలింపు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ పోస్టులకు గతంలో నిర్వహించిన పరీక్షను హైకోర్టు రద్దు చేసిందని, వారికి తెలుగు, ఆంగ్లమాధ్యమంలో నిర్వహించాలని ఆదేశించిందని గుర్తుచేశారు. ఆ మేరకు ట్రిబ్ కూడా వెంటనే రీ నోటిఫికేషన్ జారీ చేయాలని, అందులో వయోసడలింపు ఇవ్వాలని బీఎఫ్ఏ, టీటీసీ అభ్యర్థులు కోరారు.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 13(నమస్తే తెలంగాణ) : ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలను విడుదలయ్యాయి. ఫలితాల్లో మొత్తం 4,496 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించారు. వివిధ కారణాలతో 567 మంది అభ్యర్థులు తిరస్కరణకు గురయ్యారు. సెప్టెంబర్ 2 నుంచి 7 వరకు మెయిన్స్ పరీక్ష జరిగే అవకాశం ఉన్నది. ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షకు నిరుడు డిసెంబర్‌లో నోటిఫికేషన్ జారీ కాగా, మార్చి 17న ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించారు.

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:31 Yrs, 5'8", M.Tech, Job & Business, 25 to 30 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★కాపు:29 Yrs, 5'9", MS, USA, 17 K K(I 140) గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★మున్నూరు కాపు:35 Yrs, 5'5", B.Com, Pvt. Job, 30,000/- PM గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★పద్మశాలి:29 Yrs, 5'9", B.Tech, (IIT), SWE, 90 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★ముదిరాజ్: 31 Yrs, 5'11", B.Tech, SWE, Hyd, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★గంగపుత్ర:28 Yrs, 5'3" B.Tech, MBA (Manager), 12 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★మాల:28 Yrs, 5'9", B.Tech, (IIT), SWE, 22 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★మాదిగ:32 Yrs, 5'11", B.Tech, SWE, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★IInd Match వెలమ: 39 Yrs, 5'0" MBA, SWE, 10.5 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★IInd Match-రజక: 31 Yrs, 5'8", MS, Business Analist, Hyd, 10 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

వరుడు కావలెను

★రెడ్డి:24 Yrs, 5'4", B.Tech, Hyd, 6 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి:26 Yrs, 5'7", MS, USA, SWE, 170K, 40 Cr. ప్రాపర్టీ వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★కాపు:25 Yrs, 5'3", M.Tech (IIT), SWE, 13 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★మున్నూరు కాపు:28 Yrs, 5'3", MS, USA, SWE, 170K, H1B, వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★క్షత్రియ:26 Yrs, 5'3", B.Tech, SWE, 40,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★గౌడ: 24 Yrs, 5'3", B.Com., Pvt. Job, 40,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★మాల: 27 Yrs, 5'6", MBBS (MD) General Surgeon గల Dr. వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★మాదిగ: 27 Yrs, 5'4", M.Tech, SWE, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★II Match (MUNNUKAPU):39 Yrs, 5 Ft, MBA, SWE, 10.5 Lakhs P/A తగిన వరుడు కావలెను. 9701960229

★IInd Match-యాదవ: 35 Yrs, 5'4", B.Tech, SWE, 24.5 Lakhs P/A వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

కళ్యాణ వేదికలు

★ 14-04-2024 బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) Free Registration Bhavani Matrimony, Hyd. Ph: 9704656103 (9533608887-WhatsApp)

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

4 లైన్ల ప్రకటనకు 500/- [+GST అదనం]
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857

వెంటిలేటర్‌పై 'గురుకుల' విద్యార్థి

భువనగిరి పాఠశాలలో ఫుడ్ పాయిజన్

25 మంది విద్యార్థులకు అస్వస్థత

ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమం

గుట్టుచప్పుడు కాకుండా చికిత్స

భువనగిరి ఏరియా దవాఖానలో శనివారం చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 13 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బీసీ బాలికల హాస్టల్లో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య ఘటన మరువక ముందే మరో హాస్టల్లో విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ కావడం కలకలం సృష్టించింది. భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 420 మంది విద్యార్థులు ఉన్న ఈ హాస్టల్లో ఈ నెల 11న రాత్రి క్యాబేజీ, ఎగ్ కర్రీని తిన్న విద్యార్థుల్లో 25 మందికి రాత్రి 11 గంటల సమయంలో వాంతులు, విరేచనాలు అయ్యాయి. కొందరు కడుపు నొప్పితో ఇబ్బంది పడ్డారు. తోటి విద్యార్థులు పాఠశాల యాజమాన్యానికి తెలుపగా ఉదయం స్కూల్లోనే జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం ఉదయం వరకు పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో పది మంది విద్యార్థులను మధ్యాహ్నం భువనగిరి ఏరియా దవాఖానలో చేర్పించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఇందులో 6వ తరగతి విద్యార్థులు ఎస్ అజయ్‌కుమార్, సీ రిషిత్, ఎన్ శ్రీవాస్తవ్, 7వ తరగతి విద్యార్థులు టీ కార్తీక్, ఏ అజయ్, బసంత్‌కుమార్, 8వ తరగతి విద్యార్థులు ఎం యశ్వంత్, పీ జశ్వంత్ భువనగిరి ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం సీహెచ్ ప్రశాంత్, కల్యాణ్ కృష్ణను హైదరాబాద్ ఉప్పల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు పాఠశాల యాజమాన్యం తరలించింది. కల్యాణ్ కృష్ణ శనివారం డిశ్చార్చి కాగా ప్రశాంత్ వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి విషమంగా ఉన్నదని వైద్యులు చెప్పారు. శనివారం భువనగిరి దవాఖాన నుంచి ఎస్ అజయ్ కుమార్, ఎం యశ్వంత్‌ను ఉస్మానియా దవాఖానకు తరలించారు. భువనగిరి ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న ఆరుగురి పరిస్థితి నిలకడగానే ఉన్నదని వైద్యులు తెలిపారు.

పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే..

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడం, వార్డెన్ లేకపోవడం, వంట మనిషి వంటలను ఇష్టానుసారంగా చేయడంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. రెండు రోజుల నుంచి గుట్టుచప్పుడు కాకుండా వైద్యాన్ని అందిస్తూ విద్యార్థుల ప్రాణాలతో ఆడుకున్నారని, కనీసం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే భువనగిరి ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. విద్యార్థుల నుంచి వివరాలు తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులకు సూచించారు.

ఉల్లంఘనకు సమర్థన

- గురుకులాల్లో ఇంటర్ విద్యార్థులకు పాఠాలు
- జేఈఈ, నీట్‌కు శిక్షణంటూ బుకాయింపు
- విద్యార్థుల ఇష్టంతోనేనన్న సెక్రటరీ సీతాలక్ష్మి

హైదరాబాద్, ఏప్రిల్13 (నమస్తే తెలంగాణ): వేసవి సెలవుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జూనియర్ కాలేజీలు నిర్వహించవద్దని, విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా అడ్మిషన్లు కూడా చేపట్టవద్దని ఇంటర్మీడియట్‌బోర్డు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ప్రైవేటు కాలేజీలు మాత్రం గుట్టుచప్పుడు కాకుండా జేఈఈ, నీట్ శిక్షణ పేరిట తరగతులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తున్నాయి. సాంఘిక సంక్షేమ గురుకులాలు కూడా ఇప్పుడిదే కోవలోకి చేరాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహిస్తుండడమే కాకుండా ప్రైవేటు కాలేజీల తరహాలోనే సమర్థించుకోవడం గమనార్హం. నిబంధనలను తుంగలో తొక్కుతున్న వైనంపై 'గురుకులాల రూటే సపరేటు' శీర్షికన 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీనిపై సాంఘిక సంక్షేమశాఖ గురుకుల సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి స్పందించిన తీరు ఇప్పుడు మరింత చర్చనీయాంశమైంది.

మార్చి 7నే ఆదేశాలు

సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సీవోఈ)లోని ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్షలు రాసిన ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు మార్చి13 నుంచి మే 15 వరకు ఇంటర్ సెకండియర్ సిలబస్ తరగతులు నిర్వహించాలని, దసరా నాటికి సిలబస్ పూర్తి చేయాలని మార్చి 7న సీతాలక్ష్మి ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్ సెకండియర్ పూర్తిచేసిన విద్యార్థులకు జేఈఈ, నీట్ శిక్షణ ఇవ్వాలంటూ సీవోఈ ప్రిన్సిపాల్స్‌కు మార్గదర్శకాలు జారీచేశారు. ఇప్పుడేమో ఇంటర్ ఫస్టియర్ పూర్తిచేసిన విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న విషయాన్ని మరుగున పరచి, సెకండియర్ విద్యార్థులకు మాత్రమే నీట్, జేఈఈ తరగతులు నిర్వహిస్తున్నట్టు చెప్పడాన్ని విద్యార్థి సంఘాలు తప్పుబడుతున్నాయి. సెకండియర్ విద్యార్థులకు నీట్, జేఈఈ శిక్షణ ఓకే కానీ, ఫస్టియర్ విద్యార్థులకు తరగతులేంటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ గురుకులాలే ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడమేంటని నిలదీస్తున్నారు. ఇలా విరామం ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తే వారిలో ఒత్తిడి పెరుగుతుందని చెప్తున్నారు. ఈ కారణంగానే గురుకులాల్లోనూ విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని మండిపడుతున్నారు.

విద్యార్థుల ఇష్టంతోనే..

'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనంపై గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల ఇష్టంతోనే తరగతులు నిర్వహిస్తున్నట్టు అందులో పేర్కొన్నారు. మేలో జరగనున్న జేఈఈ, నీట్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకే తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తరగతులకు హాజరవుతున్న వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్టు పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్లలో పోర్టబుల్ డ్రింకింగ్ వాటర్ సౌకర్యం

170 స్టేషన్లలో 468 వాటర్ కూలర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ) : వేసవిలో ప్రయాణికుల కోసం రైల్వేస్టేషన్లలో వాటర్ కూలర్లు ఏర్పాటు చేసినట్టు శనివారం దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు తెలిపారు. రైల్వే నెట్‌వర్క్ పరిధి వరకు ఉన్న రైల్వేస్టేషన్లలో పోర్టబుల్ డ్రింకింగ్ వాటర్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఎస్‌సీఆర్ జోన్ ఆధ్వర్యంలో 170 రైల్వేస్టేషన్ల పరిధిలో మొత్తం 468 వాటర్ కూలర్లు ఏర్పాటుచేశామని తెలిపారు. జోనల్ రైల్వే, డివిజనల్ రైల్వే ఆధ్వర్యంలో ఆయా అధికారులు ఈ సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. 24 గంటల పర్యవేక్షణతోపాటు స్టేషన్లలో ఆటోమోటిక్ వాటర్ సప్లై సిస్టం కూడా ఏర్పాటు చేశామని చెప్పారు.

నేటితో ముగియనున్న కవిత సీబీఐ కస్టడీ

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్సీ కవిత సీబీఐ కస్టడీ ఆదివారంతో ముగియనున్నది. ఆమెను సోమవారం ఉదయం రౌస్ ఎవెన్యూలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపర్చనున్నారు. న్యాయస్థానం శుక్రవారం కవితను సీబీఐ కస్టడీకి ఇచ్చింది. కవితను అదుపులోకి తీసుకున్న సీబీఐ అధికారులు సీబీఐ కేంద్ర కార్యాలయానికి తీసుకెళ్లారు. కాగా సాయంత్రం కవితను ఆమె తరపు న్యాయవాది మోహిత్‌రావు, భర్త అనిల్, పీఏ శరత్ వెళ్లి కలిశారు. న్యాయపరమైన అంశాలపై చర్చించినట్టు తెల్సింది. సీబీఐ అధికారులు కవిత కస్టడీని మరికొన్ని రోజులు పొడిగించమని అడిగే అవకాశం ఉన్నట్టు సమాచారం.

తిరుపతి

మహేశ్

నరేశ్

స్నానానికి వెళ్లి ముగ్గురి మృతి

నిజామాబాద్ జిల్లా ఒడ్యాట్‌పల్లిలో విషాదం

మాక్లూర్, ఏప్రిల్ 13: సరదాగా చెరువులోకి స్నానానికి వెళ్లిన ముగ్గురు నీటమునిగి ప్రాణాలు కోల్పోగా, మరొకరు త్రుటిలో తప్పించుకున్నారు. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లి గ్రామంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నీరుగొండ నరేశ్ (19), చిత్తారి మహేశ్ (19), వెంకటేశ్ అలియాస్ తిరుపతి (15), వినోద్, సాయితేజ నివాసాలు పక్కనే ఉంటాయి. ఒకే సామాజిక వర్గానికి చెందిన వీరంతా శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు సాయితేజ ఇంటి వద్ద షటిల్ ఆడారు. ఆ తరువాత గ్రామ శివారులోని ధర్మాడి చెరువులో స్నానానికి వెళ్లారు. సాయితేజ, మరో మిత్రుడు నివేశ్ కాస్త ఆలస్యంగా వెళ్లగా, అప్పటికే మిగతా నలుగురు చెరువులోకి దిగారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి పోతూ కేకలు వేశారు. అదే సమయంలో అక్కడకు చేరుకున్న సాయితేజ, నివేశ్ వినోద్‌ను బయటకు లాగారు. కానీ మిగతా ముగ్గురు నరేశ్, మహేశ్, తిరుపతి గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు హుటాహుటిన వచ్చి చెరువులోకి దిగి గాలించగా ముగ్గురి మృతదేహాలు లభించాయి.

ఐక్య ఉద్యమాలు బలోపేతం కావాలి

టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో జంగయ్య, రవి

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు మరింత బలోపేతం కావాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. టీఎస్ యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవం శనివారం హైదరాబాద్ దోమలగూడలోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. సంఘం పతాకాన్ని జంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూటీఎఫ్ రాష్ట్ర విభజనతో టీఎస్‌యూటీఎఫ్‌గా ఆవిర్భవించిందని తెలిపారు. రాష్ట్రంలో ఐక్య ఉద్యమాల నిర్మాణంలో టీఎస్ యూటీఎఫ్ చురుకుగా వ్యవహరించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్త మోతుకూరి నరహరి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, నేతలు మాణిక్ రెడ్డి, మస్తాన్‌రావు, రాజారావు, శారద, బుచ్చిరెడ్డి, రామకృష్ణ, భాషా తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్, ఏప్రిల్13 (నమస్తే తెలంగాణ): దివ్యాంగులు, 85 ఏండ్లు పైబడిన వృద్ధులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ అవకాశంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ విస్తృత ప్రచారం నిర్వహించాలని అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తదుపరి ఇంటి వద్ద నుంచే ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని, 12 డీ ఫారం పూర్తి చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందివ్వాలని, ఆ ఫామ్ సేకరించే బాధ్యత బూత్ స్థాయి ఆఫీసర్లదేనని వివరించారు. ఫారం 12డీతో పాటుగా దివ్యాంగ ఓటర్లు వికలాంగ ధ్రువీకరణ పత్రం కూడా సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెలంగాణ ప్రాజెక్టు యూనిట్-1 లైటప్

జ్యోతినగర్, ఏప్రిల్ 13: ఎన్టీపీసీలోని 1600 మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని 800 మెగావాట్ల ఒకటో యూనిట్‌ను అధికారులు లైటప్ చేశారు. వార్షిక మరమ్మతుల్లో భాగంగా 12 రోజుల క్రితం ఉత్పత్తిని నిలిపివేశారు. శనివారం సాయంత్రం మరమ్మతులు పూర్తి చేసి, యూనిట్‌ను ఉత్పత్తి దశలోకి తెచ్చారు. రాత్రి 7.22 గంటలకు లోడ్ వేయగా విద్యుదుత్పత్తి ప్రారంభమైంది. అర్ధరాత్రి వరకు 800 మెగావాట్ల పూర్తి స్థాయి విద్యుదుత్పత్తికి చేరుకోనున్నట్టు అధికారులు తెలిపారు.

18న టీ హబ్ రిక్రూట్‌మెంట్ మేళా

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): కార్పొరేట్, స్టార్టప్ సంస్థల్లో ఉద్యోగావకాశాలను కల్పించేందుకు టీ హబ్‌లో ఈ నెల 18న రిక్రూట్‌మెంట్ మేళా నిర్వహించనున్నారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడమే కాకుండా నైపుణ్యం కలిగిన ఐటీ రంగ నిపుణులకు ఐటీ కంపెనీలు, స్టార్టప్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు పొందేందుకు 4వ విడత టీ-రిక్రూట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆసక్తి ఉన్న నిపుణులు https://jobportal.t-hub.co లింకులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
8.00,11.30,3.00,6.30,9.30

బ్రమరాంబ - కూకట్‌పల్లి 7.30AM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00AM
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 8.00AM(స్పెషల్ షో)
ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.35PM
BR హైటెక్ - మాదాపూర్ 8.00AM
సినీప్లానెట్ - కొంపల్లి 10.30AM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30AM
సినీమార్ట్ ఎ/సి - ఆర్.సి.పురం 10.15,1.25,7.35,10.30PM

PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR సినిమార్ - ఎర్రమంజిల్
PVR సినిమార్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మలక్‌పేట
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్యనారాయణ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ - శాలిబండ
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - చంద్రానగర్
మిరజ్ సినిమాస్ - మల్కాజ్‌గిరి
మిరజ్ సినిమాస్ - చంద్రానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
AMB ఎఎంబి - మౌలాలి
మిరజ్ - చంద్రానగర్
మిరజ్ - ఐడిపిఎల్
AMB ఎఎంబి - గచ్చిబౌలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
AMB ఎఎఎ - అమీర్‌పేట్
అమీర్‌పేట్ 10.15,1.25
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
జిపిఆర్ - కూకట్‌పల్లి
ఏషియన్‌రాధిక - కాప్రా
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
టివోలి - సికింద్రాబాద్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - చింతల్
జెపి - చంద్రానగర్
సినీమార్ట్-ఆర్.సి.పురం 1.45PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 4.45PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.35PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 7.30PM
సినీప్లానెట్ - కొంపల్లి 4.40PM
ఎంజెఆర్ - నారపల్లి 4.20PM
జెపి - చంద్రానగర్ 4.30PM
ఎఎఎ - అమీర్‌పేట్ 7.25PM
ఏషియన్ జెమిని - వరంగల్ ఏషియన్‌శ్రీదేవి - హన్మకొండ
GLOBAL CINEMAS LLP

ASIAN | MUKTA CINEMAS A2
Sensation Cinema
DIVE IN TO